ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 365 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 12 ఏప్రిల్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## పూలే జయంతి సందర్భంగా సిఎం నివాళి



హైదరాబాద్, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం): మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. సిఎం రేవంత్ సహా మంత్రులు తదితరులు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అంబర్ పేటలో ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. పూలే విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, నియోజకవర్గ ఇంచార్జ్ రోహిన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## మూసీ రివర్ ఫ్రంట్ పనుల్లో వేగం పెంచండి

**బాపూఘాట్‌లో గాంధీ సరోవర్ నిర్మాణం**
**మీరాలం ట్యాంక్‌పై బ్రిడ్జి నిర్మాణ పనులు**
**అధికారులతో సమీక్షించిన సిఎం రేవంత్**

హైదరాబాద్, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం): మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాపూఘాట్లో నిర్మించ తలపెట్టిన గాంధీ సరోవర్‌తో పాటు మీర్ అలం ట్యాంక్ పై నిర్మించనున్న బ్రిడ్జి నమూనాలను సీఎం పరిశీలించారు. మీర్ అలం ట్యాంక్‌పై బ్రిడ్జి నిర్మాణ పనులకు జూన్‌లో టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈలోగా అందుకు అవసరమైన సర్వేలు, నివేదికలు, ప్రతిపాదనలు, డిజైన్లతో డీపీఆర్ను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మూసీ పునరుజ్జీవనంపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్తో పాటు- మూసీ రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మీర్ అలం ట్యాంక్ పై నిర్మించే బ్రిడ్జికి సంబంధించి కన్సల్టెన్సీలు తయారు చేసిన నమూనా డిజైన్లను అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రదర్శించారు. రెండున్నర కిలోమీటర్ల పొడవైన ఈ బ్రిడ్జిని అద్భుతంగా నిర్మించాలని, అదే సమయంలో సందర్శకులు, ప్రయాణికుల రక్షణకు అత్యంత ప్రాధాన్యముండే డిజైన్లను ఎంచుకోవాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. ఈ బ్రిడ్జితో పాటు మీర్ ఆలం ట్యాంక్‌లో వివిధ చోట్ల ఐలాండ్లా ఉన్న మూడు ప్రాంతాలను పర్యాటకులను ఆకట్టుకునేలా అందంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. సింగపూర్ లోని గార్డెన్స్ బై ది బే ను తలపించేలా బర్డ్స్ పారడైజ్, వాటర్ ఫాల్స్ లాంటివి ఉండేలా ఈ మూడు ఐలాండ్లను అత్యంత సుందరంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.



### కంచ గచ్చిబౌలి భూ కుంభకోణం
# సూత్రధారి, పాత్రధారి రేవంత్
### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం): కంచ గచ్చిబౌలి భూ కుంభకోణం కర్త, కర్మ, క్రియ, సూత్రధారి, పాత్రధారి అంతా రేవంత్ రెడ్డినే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ 15- 16 నెలల్లో డిసెప్షన్, డిస్ట్రక్షన్, డిస్ట్రాక్షన్ అనే 3డీ మంత్రతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదలు, మధ్యతరగతి బతుకుల్ని నాశనం చేస్తోంది అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. దేశానికే అన్నం పెట్టే స్థాయికి చేరుకున్న తెలంగాణ రైతన్న కడుపు మీద కొట్టారు. ప్రజల దృష్టి మరల్చి, భయంకరమైన ఆర్థిక దోపిడీకి రేవంత్ ప్రభుత్వం పాల్పడింది. హెచ్‌సీయూలో జరిగిన పర్యావరణ విధ్వంసంపై దేశం మొత్తం నివ్వెర పోయి చూసింది. అక్కడ పర్యావరణ విధ్వంసం, మూగజీవుల ప్రాణాలు మాత్రమే తీయలేదు. హెచ్‌సీయూ పక్కన ఉన్న అటవీ భూములను అడ్డం పెట్టుకుని ఒక అతిపెద్ద ఆర్థిక మోసానికి రేవంత్ ప్రభుత్వం పాల్పడింది. ఇదొక నేరపూరిత కుట్ర. తెలంగాణ ప్రజల పట్ల విశ్వాసఘాతుకం. రాత్రికి రాత్రి బుల్డోజర్లను పెట్టి వందల ఎకరాల్లో చెట్లను కూల్చివేసి మూగ జీవాలకు నిలువ నీడ లేకుండా చేసిన రేవంత్ ప్రభుత్వ ఆరాటం వెనుక పదివేల కోట్ల రూపాయల స్కాం ఉంది. సుప్రీం కోర్టు తీర్పుల ప్రకారం ఆ 400 ఎకరాలు ముమ్మాటికి అటవీ భూమే అని కేటీఆర్ స్పష్టం చేశారు.

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో తెలంగాణలో ఆర్ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారని ప్రధాని మోడీ ఆరోపించారు కానీ ఇప్పటిదాకా దానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అమృత్ స్కాంలో రేవంత్ రెడ్డి బావమరిదికి రూ. 1137 కోట్ల రూపాయలు దారి మళ్లించాడని ఆధారాలతో సహా కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తే ఇప్పటిదాకా ఎలాంటి చర్య తీసుకోలేదు. రెవెన్యూ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీద ఈడీ దాడులు జరిగితే ఇప్పటిదాకా అధికార ప్రకటన రాలేదు. ఈ వ్యవహారాన్ని ఈ ఆర్థిక మోసాన్ని కూడా అదే కోవలో కలిపేసి కాంగ్రెస్ బీజేపీ ఒకరినొకరు కాపాడుకుంటారో.. లేదంటే నిజంగానే సమగ్ర విచారణకు ఆదేశించి మేము నిజాయితీగా ఉన్నాం, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఈ దోపిడీని ఉపేక్షించమని చెప్పి కేంద్రం తన చిత్తశుద్ధిని చాటుకోవాలి. దొంగ చేతికి నేను ఇప్పుడే తాళాలు ఎందుకని ఆ బీజేపీ ఎంపీ పేరు చెప్పడం లేదు అని కేటీఆర్ తెలిపారు. ఈ దేశంలో సామాన్యుడు బ్యాంకు లోన్ తీసుకోవాలంటే 100 డాక్యుమెంట్స్‌ని వెరిఫై చేసి 100 కొర్రీలు పెట్టి లోన్ ఇస్తారు. అదే ఒక సంపన్నుడు అధికారపక్షంతో అనుబంధం ఉన్నవాడు లోన్ అడిగితే నిమిషాల్లోనే మంజూరు చేస్తారు. కనీసం భూమి ఉందో లేదో కూడా చెక్ చేయరు ఇక్కడ అదే జరిగింది. ఐసిఐసిఐ లాంటి దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకు, భూ యాజమాన్య హక్కును పరిశీలించకుండానే ఆ భూమి ఎవరిదో తెలుసుకోకుండానే పదివేల కోట్లు లోన్ ఇవ్వడం ఆశ్చర్యం. ఈ భూ కుంభకోణం కర్త కర్మ క్రియ సూత్రధారి పాత్రధారి అంతా రేవంత్ రెడ్డినే. ఇన్ని క్లూస్ ఇచ్చాక జర్నలిస్టులు ఇన్వెస్టిగేషన్ చేయాలి అని కేటీఆర్ సూచించారు.



## విపక్షాలది కుటుంబ రాజకీయం

**వారికి అభివృద్ధి కన్నా స్వప్రయోజనాలే ముఖ్యం**
**వారణాసిలో పలు అభివృద్ధి పనులకు మోడీ శ్రీకారం**
**ఇటీవలి అత్యాచార ఘటనపై అధికారులతో ఆరా**
**అభివృద్ధి..వారసత్వం లక్ష్యంగా పయనం**
**2036 ఒలంపిక్స్ కోసం భారత్యత్నం**

వారణాసి, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం): భారత్ అభివృద్ధి, వారసత్వం అనే రెండింటితో ముందుకువెళ్తోందని ప్రధాని మోడీ అన్నారు. 2036లో నిర్వహించనున్న ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వాలని అనుకుంటుందని.. అందుకు అనుమతి తీసుకోవడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. తన సొంత నియోజకవర్గమైన కాశీ ఎప్పటికీ తనదేనని.. తాను కాశీకి చెందినవాడినని మోదీ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన తన సొంత నియోజకవర్గం వారణాసిలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అలాగే ప్రధాని నరేంద్ర మోదీ మరోమారు ప్రతిపక్షాలపై విరుచుకు పడ్డారు. ప్రతిపక్ష పార్టీలు అధికార కాంక్షతో కుటుంబ ప్రయోజనాలపై మాత్రమే దృష్టి సారిస్తున్నాయని విమర్శించారు. కానీ తమ పార్టీ ఎటువంటి పదవీ కాంక్ష లేకుండా సమ్మిళిత అభివృద్ధి ఇతివృత్తంగా ముందుకుసాగుతోందని అన్నారు. ఎన్డీఏ కూటమి నేతలంతా ప్రతి ఒక్క పౌరుడి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. పులే దంపతులను ఆదర్శంగా తీసుకొని తాము మహిళల విద్య, అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. వారణాసిలో రూ.3,880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ప్రధాని అక్కడి

..మిగతా 2లో

### రజతోత్సవ సభకు అనుమతి నిరాకరణపై
## హైకోర్టుకు భారాస
### విచారణ వాయిదా



హైదరాబాద్, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం): ఎల్కతుర్తిలో భారాస రజతోత్సవ సభకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో ఆ పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఈ నెల 17కి వాయిదా వేసింది. సభకు అనుమతిచ్చేలా పోలీసులను ఆదేశించాలంటూ భారాస నేతలు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ నెల 27న ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా దీన్ని ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ తరఫు న్యాయవాది పేర్కొన్నారు. హోంశాఖ ముఖ్య కార్యదర్శి, వరంగల్ సీపీ, కాజీపేట ఏసీపీని భారాస ప్రతివాదులుగా చేర్చింది. దీంతో ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయడానికి హోంశాఖ తరఫు న్యాయవాది సమయం కోరారు. ఈ నెల 21 వరకు గడువు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సభకు ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుంది కదా అని హైకోర్టు ప్రశ్నించింది. ఈ నెల 17 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.



## ట్రంప్ బెదిరింపులకు తలొగ్గని చైనా

**అమెరికాపై 125 శాతం సుంకాలు ప్రకటించిన డ్రాగన్**

హైదరాబాద్, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం): అగ్రరాజ్యం అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతోంది. రెండు దేశాలూ పోటాపోటీగా ఒకరిపై ఒకరు సుంకాలు విధించుకుంటున్నాయి. డ్రాగన్‌పై అమెరికా 145 శాతం ప్రతీకార సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఇక ట్రంప్ బెదిరింపులకు చైనా సైతం ఏమాత్రం వెనకడుగు వేయట్లేదు. అగ్రరాజ్యంపై ప్రతీకార సుంకాలతో దాడి చేస్తోంది. గతంలో అమెరికా దిగుమతులపై సుంకాలు 84 శాతానికి పెంచిన డ్రాగన్.. ఇప్పుడు మరింత పెంచింది. అమెరికాపై 125 శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించింది.

### ఇకపై అన్ని సర్కార్ కొలువులకు
### 1:1 నిష్పత్తిలోనే ధ్రువీకరణ పత్రాల పరిశీలన




## టీజీపీఎస్సీ కీలక ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి సంబంధించిన నియామక ప్రక్రియలో టీజీపీఎస్సీ కీలక మార్పులు చేసింది. ఉద్యోగ నియామకాలు వేగవంతంగా చేపట్టేందుకు ఇకపై ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు 1:1 నిష్పత్తిలోనే అభ్యర్థులను పిలవనుంది. రాత పరీక్షల్లో వచ్చిన మార్కుల మెరిట్, పోస్టుల సంఖ్య, రిజర్వేషన్ల ఆధారంగా ఈ మేరకు అభ్యర్థులను ఎంపిక చేయనుంది. ఇప్పటికే 563 గ్రూప్ 1 పోస్టుల భర్తీ ప్రక్రియలో ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు ఈ విధానాన్ని అమలు చేసింది. గతంలోనూ మహిళా శిశు సంక్షేమశాఖలో సీడీపీవో తదితర పోస్టుల భర్తీకి ఇదే విధానం అనుసరించింది. ఇకపై వచ్చే అన్ని ఉద్యోగ నోటిఫికేషన్లలోనూ ఈ విధానం అమలు చేయాలని

..మిగతా 2లో



## ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదిన మహోత్సవం మహా పడిపూజ

కొత్తకోట మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప క్షేత్రం నందు అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ గోపాలకృష్ణ గురుస్వామి గారి ఆధ్వర్యంలో అర్చకులు జంగం నటరాజు, మఠం గంగాధర్ , అనిల్ స్వామి పూజ కార్యక్రమాలు నిర్వహించగా ఈరోజు అయ్యప్ప స్వామి జన్మదినం అయిన చైత్రమాస ఉత్తరా నక్షత్ర సందర్భంగా స్వామివారి జన్మనక్షత్రం పురస్కరించుకుని జ్యోతి ప్రజ్వలనతో స్వామివారి జన్మదిన పూజ వేడుకలను నిర్వహించారు మరియు అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకం మహా పడిపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజ్వారం శ్రీ అంబత్రయ క్షేత్ర పీఠాధిపతి**

**శ్రీ ఆదిత్య పరాశ్రీ గురూజీ**

శ్రీ శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణంలో సమస్త భక్తాదులకు అవకాశం కల్పించాలని ఉద్దేశంతో ఇంటింటా ఇటుక పూజ నిర్వహించాలని సంకల్పించారు ఆలయ ప్రాంగణంలో 108 ఇటుకలను ఏర్పాటు చేసి వాటిని శుద్ధ జలాలతో శుద్ధిచేసి పసుపు కుంకుమ తో అలంకరించి వాటికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆదిత్య పరశ్రీ గురూజీ గారి చేతుల మీదుగా భక్తులకు అట్టి ఇటుకలను అందజేశారు ఆ ఇటుకలను వారి యొక్క గృహములందు సుచి శుభ్రతతో 11 రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి తదనంతరం ఆలయ నిర్వాహకులకు అందజేయాలని వారు తెలిపారు

**స్వామివారికి ప్రత్యేక ఆభరణ అలంకారముగా మయూర**

**శిఖ ముకుళిత యోగ చక్రం - శ్రీ ఆదిత్య పరశ్రీ**

ఆలయ నిర్మాణ అనంతరం ప్రతిష్టించుకున్న స్వామివారి మూల విగ్రహానికి అంబత్రయ క్షేత్రం తరపున మయూర శిఖ ముకుళిత యోగచక్రం తయారు చేయించి ఇస్తామని అట్టి యోగ చక్రానికి ఎన్నో ప్రత్యేకతలు ఉంటాయని యోగ చక్రం అనగా పాణి పటానికి అనుకుని గొడుగు ఏర్పాటు చేస్తూ గొడుగు చుట్టూ 108 దివ్యనామాలను చేరుస్తామని చక్రాన్ని చూడటానికి యోగులు సైతం ఇక్కడికి చేరుకుంటారని భారత దేశంలో ఏ అయ్యప్ప స్వామి ఆలయంలో కూడా ఇలాంటి చక్రం ఏర్పాటు చేయలేదని తాము తమ యొక్క శ్రీ పీఠంలో చేద్దామనుకున్నాము కానీ చేయలేక పోయామని అట్టి చిక్రాన్ని హరిహర సుత అయ్యప్ప ఆలయంలో ఏర్పాటు చేస్తామని ఆ చత్రాన్ని చూడటానికి ప్రపంచ నలుమూలల నుండి భక్తులు ఇక్కడికి వస్తారని యోగులు సైతం ఆ చిత్రాన్ని దర్శించడానికి ఈ క్షేత్రానికి వస్తారని అట్టిచత్రంతో అలంకరించిన స్వామి వారిని దర్శించినచో ఎలాంటి సమస్యలైనా క్షణకాలంలో మాయమవుతాయని రాబోవు రోజులలో పవిత్ర పుణ్యక్షేత్రంగా ఈ ప్రాంతం విరాజిల్లుతుందని స్వామి వారు సందేశించారు ఈ ఆలయ నిర్మాణానికి తమ వంతుగా పూర్తి సహాయ సహకారాలను అందిస్తామని నిర్మాణం పూర్తయ్యే వరకు తమ యొక్క సహకారం ఉంటుందని తెలియజేసారు ఆలయ నిర్మాణానికి 2,51,116/- విరాళ దాతలుగా కొత్తకోట పట్టణానికి చెందిన శ్రీమతి %డ% శ్రీ అనురాధ %ూ×జ% శ్యామసుందర్ గౌడ్ గారి దంపతులు మరియు శ్రీమతి %డ% శ్రీ భీమ స్వర్ణలత మణికంఠ రాజుగారు గారి దంపతులు విరాళాన్ని ప్రకటించారు ఈ సందర్భంగా వారికి శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి వారిచే వారిని శాలువాతో సత్కరించి అభినందించారు ఇట్టి కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు ధూపం నాగరాజు , పొగాకు అనిల్ కుమార్, విశ్వనాథం గంగాధర్, బలిజ లింగేశ్వర్, వేముల సుధాకర్ రెడ్డి, సత్యం సాగర్, లక్ష్మీనారాయణ యాదవ్, కవీందర్ రెడ్డి ,ఉమామహేశ్వర రెడ్డి, మణికంఠ రాజు ,శ్యాంసుందర్ గౌడ్ ,నగరాల శివకుమార్ రెడ్డి ,భాస్కర్ రెడ్డి ,రవి రెడ్డి, రాజశేఖర్ ,బీమా కిషోర్ తదితరులు పాల్గొన్నారు



విగ్రహం ముందు బుక్క వేణుగోపాల్, ఇతర నాయకులు.

## నేడు జరిగే శ్రీ హనుమాన్ విజయోత్సవంలో హిందూ భాంధవులందరు పాల్గొనాలి

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్

శంషాబాద్, ఏప్రిల్ 11 ( ప్రభాత ఉదయం) శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా నేడు జరిగే హనుమాన్ విజయోత్సవంలో హిందూ భాంధవులందరు అధిక సంఖ్యలో పాల్గొనాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ ఓ ప్రకటనలో కోరారు. శంషాబాద్ మండలం లోని నర్కుడ గ్రామంలో గల అమ్మపల్లి రామచంద్ర స్వామి ఆలయ ప్రాంగాణంలో ఉన్నా అభయాంజనేయ స్వామి మహా విగ్రహం దగ్గర ప్రత్యక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రదానంగా విగ్రహ ప్రాంగణంలో సూర్యోదయం ముందు నుంచి స్వామి వారి అభిషేకంతో ప్రారంభించి అర్చన, హనుమాన్ చాలీసా, హెూమం, ఘజామల వందనం తదితర ప్రత్యేక పూజల అనంతరం అన్నధాన కార్యక్రమం ఉంటుందని, ఈ మహోత్సవం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.



రామచంద్ర ఆలయ ప్రాంగాణంలో ఉన్న ఆంజనేయ స్వామీ మహా విగ్రహం.

## నేడు విద్యుత్ సరఫరా ఉందని ప్రాంతాలు

రాజేంద్రనగర్/గండిపేట/శంషాబాద్, ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ పరిధిలోని మైలార్దేవ్ పల్లి, గగన్ పహాడ్, కిస్మత్ పూర్, హిమాయత్ సాగర్, షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం వివిధ మరమ్మత్తుల నిమిత్తం సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయా సెక్షన్ల అసిస్టెంట్ ఇంజనీర్లు తెలిపారు.

**శివరాంపల్లి లో...**

శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గోల్డెన్ సిటీ, డైమండ్ సిటీ, బెస్ట్ ప్రైస్, శ్రీదేవి కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తెలిపారు.

**గగన్ పహడ్ లో...**

గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో గల ప్రాంతాలైన ఆపో్ కాలనీ, మధుబన్ కాలనీ, పద్మశాలి పురం లలో ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు, శివాజీ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో 10:30 నుండి 11 గంటల వరకు శివాజీ నగర్ పారిశ్రామిక వాడ, శివశక్తి విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం పదిన్నర నుండి 11 గంటల వరకు ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ పారిశ్రామిక వాడ ప్రాంతం లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు.

**మైలార్దేవ్పల్లి లో..**

మైలార్దేవ్పల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో గల అబ్దుల్లా కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం 10:30 నుండి 11 గంటల వరకు పటేల్ నగర్, రహమత్ కాలనీ, రాజీవ్ గాంధీ నగర్, రేమత్ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు రైమత్ కాలనీ, క్రిస్టల్ టౌన్, మిలత్ నగర్, బండ్లగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3:30 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అయేషా కాలనీ, అలీనగర్, అహమ్మద్ నగర్, కింగ్స్ ఎవెన్యూ, యూసఫ్ గుల్షన్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉ ఒటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.

**కిస్మత్పూర్ లో...**

కిస్మత్పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి మూడున్నర వరకు రాక్ చర్చ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శ్రీ సాయి కాలనీ, ప్రభుత్వ పాఠశాల, రాఘవేంద్ర కాలనీ, ఫైన్ ఆర్ట్స్ కాలని, ఎన్నారై టౌన్షిప్, రాధా రియాలిటీ, వివేకానంద కాలనీ, ఎస్ ఎం ఎంక్లేవ్1,2, సిఎల్ విల్లాస్, పూజా విల్లాస్, రాక్ చర్చ్, కృతి విల్లాస్, ఉదయం 9:30 నుండి 12:30 వరకు ఎల్వీ ప్రసాద్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన కే టి టి కాలనీ, శ్రీ బాలాజీ ఎంక్లేవ్, రాజా క్షేత్ర, గిరి దారి, గిరి దారి విష్ట, దర్గా కలిస్తాన్, ఎల్వీ ప్రసాద్, కీర్తి విల్లాస్, నమః మ్యాప్ ఫర్ కన్స్ట్రక్షన్ 80 యాడ్, 60 యాడ్, డాన్ బెస్కో విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మీ చల్ కాలనీ, వినాయక నగర్, డి డి కాలనీ, కాళీ మందిర్, ఎన్ఎఫ్సీ కాలనీ, ఆదర్శనగర్, ఎక్సైజ్ అకాడమీ, అభ్యుదయ నగర్, అరుణోదయ నగర్, సంధ్యా నగర్, జి ఆర్ నగర్, మాచన్నపల్లి ఎంక్లేవ్, బండ్లగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3:30 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఆర మైసమ్మ ప్రధాన రహదారి, కాళికా నగర్, ఎన్ఎఫ్సీ కాలనీ, మల్లికార్జున నగర్, ఆదర్శనగర్ రోడ్డు నంబర్ 1,5, న్యూ కేర్ హాస్పిటల్, గాయత్రీ నగర్, వికాస్ నగర్, ద్వారకా నగర్, యాదవ మిత్ర కాలనీ, షిరిడి సాయిబాబా కాలనీ, ప్రశాంత్ కాలనీ, ప్రశాంత్ నగర్ కమ్యూనిటీ హాల్, భారతీ నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ తెలిపారు.



**హిమాయత్ సాగర్ సెక్షన్ లో..**

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు. స్నేహిత హిల్స్ ప్రాంతంలో మధ్యాహ్నం మూడున్నర నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పి అండ్ టి కాలనీ, ఏ బి సి డి, స్పెషల్ బ్లాక్, కీర్తి రిచ్మండ్ విల్లాస్, మధ్యాహ్నం మూడున్నర నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు హైదర్ షాకోట్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన వెంకటేశ్వర కాలనీ, డైమండ్ వ్యాలీ, ప్రశస్త నగర్, తిరుమల గార్డెన్, రాధా రియాక్టర్స్ ఫేస్-2, పావని హార్మోని విల్లాస్, బచ్పన్ స్కూల్, పద్మశ్రీ హిల్స్ ప్రధాన రహదారి, మాధవి నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడున్నర నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు మాధవి నగర్, కపిల్ నగర్, హీరా కాలనీ, సి వై ఆర్ కన్వెన్షన్, భాగ్యనగర్ ఓల్డ్ కాలనీ, కేంద్రీయ విహార్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

**ఇబ్రహీం బాగ్ లో..**

ఇబ్రహీంబాద్ విద్యుత్ సెక్షన్ పరిధిలో పీజీ కాలేజ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 1,2, సెక్టార్ -2 ఏ, బిసి ఆదిత్య ఫోర్ట్ విల్లాస్, శివాలయం, మధ్యాహ్నం 3 నుండి 5 గంటల వరకు గో గ్రీన్ కాలనీ, తుల్జారాం టెంపుల్ బ్యాక్ సైడ్, అల్కాపూర్ రోడ్ నెంబర్ 23,25,26,27,28,29,30,16,4 ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సంతోష్ కుమార్ తెలిపారు.

శంషాబాద్ (షాపూర్) లో... షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓం జై భవాని విద్యుత్ ఫీడర్ పరిధిలో కొత్త లైన్ ఏ బి స్విచ్చెస్ ఏర్పాటు కోసం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. తొండూ పల్లి, కిషన్ గూడ, ఊట్పల్లి ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు.

**నార్సింగి లో...**

నార్సింగి విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం వివిధ మరమ్మత్తుల నిమిత్తం మధ్యాహ్నం మూడు గంటల నుండి మూడున్నర వరకు రాందేవ్ గూడ గ్రామం, వన్ మోర్ నగర్ కాలనీ, నా పూర్ విలేజ్, ఫెయిర్ ఫీల్డ్ కాలనీ, ఇవివీ కాలనీ, పయనీర్ ఎస్టేట్, వెంకటేశ్వర కాలనీ, ఉస్మాన్ సాగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో సాయంత్రం నాలుగున్నర నుండి ఐదు గంటల వరకు రాందేవ్ గూడ, ఇబ్రహీం బాగ్, నార్సింగి రోడ్డు, తారామతి బారాదారి ప్రధాన రహదారి, కోకాపేట్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో ఉదయం 9:30 నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మణికంఠ తెలిపారు. బాబు ఖాన్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 నుండి 10 గంటల వరకు 250 యాడ్స్, గోల్డెన్ మెయిల్, బాబు ఖాన్ విల్లాస్, గ్రాండ్ ఇన్ఫ్రా టెక్ విల్లాస్, దంతు స్వీట్స్, ఓసియన్ పార్క్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు పావని విల్లాస్, లెజెండ్ చిమ్మెస్, ఇచ్ఛావు విల్లాస్, గోంచా విల్లా స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఓసియన్ పార్క్, గన్ ఫోర్ సీజన్, ఓసియన్ పార్క్ ప్రధాన రహదారి, సన్ షైన్ అపార్ట్మెంట్, అఫ్జల్ ఫైర్ అపార్ట్మెంట్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## సి.టి స్కాన్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి





గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం) ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు,తక్కువ ఖర్చుతో ఖచ్చితమైన రోగ నిర్ధారణకు ఉపయోగపడే సి.టి స్కాన్ సదుపాయాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ బి.యం సంతోష్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హస్పిటల్ నందు రేడియాలజీ ల్యాబ్ లోని రూ. 2.5 కోట్ల విలువైన సి.టీ స్కాన్ ను గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన రోగ నిర్ధారణ సేవలను అందించడానికి అత్యాధునిక కంప్యూటరైజ్డ్ టోమోగ్రఫీ (%జు%) స్కాన్ యంత్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ ఆధునిక సాంకేతికతను ఉపయోగించి రోగులకు నాణ్యమైన, ఖచ్చితమైన రోగనిర్ణయ సేవలు అందించవచ్చని, సూక్ష్మమైన లోపాలను కూడా ఇది గుర్తించగలదని తెలిపారు. దీని ద్వారా రోగులకు తగిన వైద్య చికిత్సలు వేగంగా అందించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. గతంలో సిటి స్కాన్ పరీక్షల కోసం ప్రజలు ఇతర పట్టణాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు అదే సౌకర్యం స్థానికంగా లభించడంతో ప్రజలు సమయం, ఖర్చును ఆదా చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో తక్కువ ఖర్చుతో ఈ సేవలు లభించడం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపశమనంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి రాజీ లేకుండా అన్ని విభాగాల వైద్యులు తమ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు మెరుగైన ఉత్తమ వైద్య సేవలు అందించాలని కలెక్టర్ కోరారు. గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు పొందాలన్న దృష్టికోణంతో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. సి.టి స్కాన్ యంత్రం ప్రారంభం ద్వారా ప్రజలు స్థానికంగానే నాణ్యమైన వైద్య సేవలు పొందే అవకాశం లభిస్తుందని తెలిపారు. సాధారణంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో మాత్రమే ఉండే అత్యాధునిక సి.టి స్కాన్ యంత్రాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇది ప్రజల ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సిటి స్కాన్ సదుపాయం అందుబాటులోకి రావడం వల్ల ప్రజలు బయటకు వెళ్లకుండా,సమయాన్ని, ఖర్చును ఆదా చేసుకుంటూ,అవసరమైన వైద్య నిర్ధారణ సేవలు స్థానికంగానే పొందగలుగుతారని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రిలో సిటి స్కాన్ ఏర్పాటుతో పేద ప్రజలకు ఆర్థిక భారం తగ్గనుందని, ఈ సౌకర్యాన్ని ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్వ హనుమంతు, ఆసుపత్రి సూపరిడెంట్ ఇందిర, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడు మృతి?

### ఆత్మహత్య పై అనుమానాలు వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు



మృతుని భార్య, పిల్లలు



బాధితులతో మాట్లాడుతున్న పోలీసులు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం)ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం మల్దకల్ మండలం కేంద్రంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, స్థానికులు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మల్దకల్ కు చెందిన రామకృష్ణ(35)తన భార్య కృష్ణవేణిని గురువారం రాజోలీ జరిగే శుభకార్యానికి పంపించాడు. రామకృష్ణ ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకుని అనుమానస్పదంగా మృతి చెందాడు. గద్వాలకు చెందిన ట్రాన్స్ జెండర్ లతో పాటు మరికొందరు యువకులు రామకృష్ణ ఇంటికి వెళ్లగా ఉరివేసుకుని ఉండటాని గమనించి మృతదేహాన్ని గద్వాల ఆసుపత్రికి తరలించి, అక్కడ నుంచి పరారయ్యారు. విషయం తెలుసుకున్న మృతుని భార్య, కుటుంబ సభ్యులు గద్వాల ఆసుపత్రికి వచ్చారు. ట్రాన్స్ జెండర్ లే తన భర్తను చంపారంటూ ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న నడిగడ్డ హక్కుల పోరాట సమితి చైర్మన్ రంజిత్ కుమార్, నాయకులు బాధితులను పరామర్శించారు. బాధితులకు న్యాయం జరిగే విధంగా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. కొంతకాలంగా మల్దకల్ కు చెందిన రామకృష్ణకు గద్వాలకు చెందిన ట్రాన్స్ జెండర్ శివానితో పరిచయం ఉందని, శుక్రవారం రాజోలీలో జరిగే వివాహానికి రాలేదని, ఈ క్రమంలో ఇంట్లో ఒంటరిగా రామకృష్ణను ట్రాన్స్ జెండర్లే చంపి ఆత్మహత్య గా చిత్రీకరించారని మృతుని భార్య, బంధువులుఆరోపించారు. మృతునికి భార్యతో పాటు ముగ్గురు కుమారైలున్నారు. కాగ కొన్ని నెలల కిందట జిల్లా కేంద్రంలో ఓ ట్రాన్స్ జెండర్ తో పరిచయం ఉన్న ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువకముందే మల్దకల్ కు చెందిన మరో యువకుడు ఆత్మహత్యకు పాల్పడటం భయబ్రాంతులకు గురిచేస్తోంది. ట్రాన్స్ జెండర్ల వేధింపులే యువకుల ఆత్మహత్య కు దారితీస్తొందా లేక మరే వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్యకు పాల్పడుతున్నారా అనేది జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రశ్నగా మారింది. ట్రాన్స్ జెండర్ ల ఆగడాలను కంట్రోల్ చేయకపోతే భవిష్యత్ లో చాల మంది యువకులు ఇలాంటి దారుణాలకు పాల్పడాల్సి వస్తుందని జిల్లా ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## మహిళా సాధికారత కోసం తన జీవితాన్ని అర్పించిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం) సామాజిక సమానత్వం, విద్యా హక్కు,మహిళా సాధికారత కోసం తన జీవితాన్ని అర్పించిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌక్ వద్ద ఉన్న పూలే విగ్రహానికి గద్వాల్ ఎమ్మెల్యే శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేశారని అన్నారు. ఆయన బాల్య వివాహాల నిర్మూలనకు, మహిళల విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, సమాజంలోని ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు ఉండాలని విశ్వసించిన ఆయన, తొలి బాలికల పాఠశాలను ప్రారంభించి చారిత్రక పాత్ర పోషించారని కొనియాడారు. గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ... మహాత్మా జ్యోతిరావు పూలే అణచివేతకు గురైన బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యాన్ని కల్పించి,వారి హక్కుల కోసం నిరంతరంగా పోరాడిన మహనీయుడని అన్నారు. సామాజిక సమానత్వం,మహిళా సాధికారత సాధనలో ఆయన పాత్ర చిరస్మరణీయమైనదని పేర్కొన్నారు. పురుషులతో పాటు మహిళలకూ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు లభించినప్పుడే పూలే ఆశయాలు సార్థకమవుతాయని తెలిపారు.ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మహాత్మ పూలే ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని అన్నారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలోహాఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో పాల్గొనిహామహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూల మాలలు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్వ హనుమంతు, జిల్లా బి.సి.సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు, ఎస్సీ సంక్షేమ అధికారి సరోజ,జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ఇకపై అన్ని సర్కార్ కొలువులకు

## 1:1 నిష్పత్తిలోనే ధ్రువీకరణ పత్రాల పరిశీలన

**మొదటి పేజీ తరువాయి...**

నిర్ణయించింది. సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలు నిర్వహించి, అందులో సాధించిన మార్కులు, మల్టీజోన్లు, జోన్లు, జిల్లాల వారీగా పోస్టుల సంఖ్య, రిజర్వేషన్ల ఆధారంగా మెరిట్ జాబితా విడుదల చేస్తారు. అనంతరం అభ్యర్థులను మల్టీజోనల్, జోనల్ పోస్టులకైతే 1:2 నిష్పత్తిలో, జిల్లా పోస్టులకైతే 1:3 నిష్పత్తి, దివ్యాంగుల కేటగిరీలో 1:5 నిష్పత్తిలో అభ్యర్థులను ధ్రువపత్రాల పరిశీలనకు పిలవడం ఆనవాయితీగా వస్తోంది. ఇటీవల టీజీపీఎస్సీ భర్తీ చేసిన పోస్టులకు 1:2 నిష్పత్తిలో అభ్యర్థులను ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు పిలవగా నూటికి నూరు శాతం హాజరైనట్లు సమాచారం. ఇలా 1:2 నిష్పత్తిలో అభ్యర్థులను పిలవడం మూలంగా మిగిలిన సగం మందిలో అనవసరంగా ఆశలు కల్పించినట్లు అవుతోంది. ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు హాజరైనా పోస్టులు దక్కని వార నిరాశకులోనై మానసిక ఆందోళనకు గురై కొన్నిసార్లు విపరీత నిర్ణయాలు కూడా తీసుకుంటున్నారు.



మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్. చిత్రం లో శాసన మండలి మాజీ చైర్మన్ కనకమామిడి స్వామీ గౌడ్



పూలే విగ్రహానికి నమస్కరిస్తున్న జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి. చిత్రం లో బీజేపీ నాయకులు వై శ్రీధర్



పూలే జయంతి ఉత్సవాలలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

# రాజేంద్రనగర్‌లో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

బుద్వేల్, ఏప్రిల్11(ప్రభాత ఉదయం) : మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను నిజం చేయడానికి బీసీలంతా ఏకం కావాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. రాజేం ద్రనగర్ సర్కిల్ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్యక్షుడు బండారి శం కర్, ప్రధాన కార్యదర్శి ముడుమాల శ్రీకాంత్ ల ఆద్వర్యంలో ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ సహకారంతో శుక్రవారం రాజేంద్రనగర్ లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. స్థలం చూపిస్తే మహనీయుల పేరుతో భవనం నిర్మించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి మాజీ చైర్మన్ కె.స్వామీగౌడ్, మాజీ ఎంపీ వి.హనుమంతురావు, మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు అచారి, ముదిరాజ్ కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కార్పోరేటర్లు పి.అర్చన జయప్రకాశ్, తోకల శ్రీనివాస్ రెడ్డి, మోంద్ర సంగీత గౌరీశంకర్, నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేశ్, పూలే విగ్రహ దాత పోతురాజు యాదయ్య మాదిగ, నిర్వాహకులు కనకమామిడి జంగయ్య, డాక్టర్ వి.శ్రీరాములు, క్యాసారం శంకర్ రావు, పూలే జయంతి ఉత్సవ కమిటీ నాయకులు కె.క్రిష్ణమాచారి, డి.సత్యనారాయణ ముదిరాజ్, కరణం యాదయ్య ముదిరాజ్, అడికె అర్జున్, రా పోలు సత్తయ్య, పుంజాల శ్రీనివాస్ గౌడ్, బుడిగెల బాబురావు, వర్కాల చందు, కె. రఘుగౌడ్, కరణం రఘుముదిరాజ్ తో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.



మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నమస్కరిస్తున్న మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి



కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్....



తోకల శ్రీనివాస్ రెడ్డి



బి. జ్ఞానేశ్వర్ ముదిరాజ్



మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న వెంకటేష్ కురుమ.



పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న సోమ శ్రీనివాస్.

## మహాత్మా జ్యోతిరావుపూలేకి
# భారత రత్న ఇవ్వాలి
### ఎస్. వెంకటేష్ కురుమ

రాజేంద్రనగర్, ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం): భారత ప్రప్రథమా సామాజిక తత్వవేత్త, అణచివేత్తకు గురవుతున్న ప్రజలలో ఆత్మస్థైర్యం నింపి, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే కు భారతరత్న ఇవ్వాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మైలార్దేవపల్లి డివిజన్ అధ్యక్షులు వెంకటేష్ కురుమ డిమాండ్ చేశారు. మహాత్మా జ్యోతి రావు పూలె 199 వ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ లోని ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలో గల పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..,... మహాత్మ పూలే గొప్ప సంఘసంస్కర్త మానవతా వాది అని పేర్కొన్నారు. 198 సంవత్సరల క్రితం జన్మించిన పూలె బహుజనులు బానిసలు కాదని గళ మెత్తి బహుజనులను చైతన్యము చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. అందుకే భారత ప్రభుత్వం సావిత్రి భాయి, మహాత్మా పూలె దంపతులకు భారత రత్న అవార్డు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, అదే విధంగా తెలంగాణ సర్కార్ చేసిన కుల గణన పూర్తి వివరాలు బయట పెట్టాలని, గ్రామాల వారీగా, పట్టణాల వారీగా ఏ కులం లో ఎంత మంది ఉన్నారు అనే విషయం ప్రజలందరికీ తెలపాలని, నియోజకవర్గాల వారీగా కుల ఘనను బహిర్గతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి, అందుకు తగ్గ సీట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలతో ముందుకు పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లను మోసం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మహాత్మ పూలే వారసులుగా బీసీ జనాభాంధవులందరూ ఏకధాటిపై వచ్చి తమ హక్కులను సాధించుకోవడం కోసం ఎవరికి వారు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా, రఘుముదిరాజ్, రాముయాదవ్, అశోక్ కురుమ, సందీప్ తదితరులతో పాటు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వక్స్ బోర్డు చట్ట సవరణ వద్దు

**రాజేంద్రనగర్, ఏప్రిల్11(ప్రభాత ఉదయం): వక్స్ బోర్డు చట్టానికి సవరణ చేయడం బాదాకరమని, దాని వల్ల ముస్లీంలకు తీరని అన్యాయం జరుగుందని, పాత వర్ఫ్ చట్టాన్నే అమలు చేయాలని కోరుతు శుక్రవారం పలు మసీదులకు చెందిన ముస్లీం మత పెద్దలు, నాయకులు రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. మద్యాహ్నం 3గం టలకు క్రైస్తవ సంఘాల నాయకులతో కలసి ముస్లీం నాయకులు ఉప్పర్ పల్లి లోని రాజేంద్రనగర్ ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి ఆర్డీవో వెంకట్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. మా డిమాండ్ ను తెలంగాణ ప్రభుత్వం ద్వారా సుప్రీంకోర్టుకు, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు.**




రాజేంద్రనగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డికి వినతి పత్రం అందచేస్తున్న ముస్లిం సోదరులు



అవగాహన ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న అదికారులు

# అవగాహన ఒప్పందం

బుద్వేల్, ఏప్రిల్11(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ లోని జాతీయ గ్రామీణాభివృద్ధి పంచాయ తీరాజ్ (ఎన్ఐఆర్డీపీఆర్), హిమాయత్సాగర్ లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ (ఐఐపీహెచ్)లు కలసి పనిచేయడానికి శుక్రవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఐఐపీహెచ్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కౌల్, ఎన్ఐఆర్డీపీఆర్ రిజిస్ట్రార్ మనోజ్ కుమార్ లు జాతీయ గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి.నరేంద్రకుమార్ సమక్షంలో అవగాహన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. సర్వికల్ క్యాన్సర్, వివిధ రకాల వ్యాధులు, వన్ హెల్త్, డిజిటల్ హెల్త్ తదితర అంశాలపై ఇరు సంస్థల ప్రతినిధులు కలసి పనిచేయనున్నారు.



## పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం అందించాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం) పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందించాలని అంగన్ వాడీ టీచర్లు ఎం.ఇందిరమ్మ, కృష్ణవేణి, గాయిత్రి అన్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ధరూర్ మండలం ఉప్పేర్ గ్రామంలో గల అంగన్‌వాడీ 1, 2, 3 కేంద్రాల్లో శుక్రవారం పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్రీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్న ప్రసనం చేశారు.తల్లులకు పిల్లల పోషణ, గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రతి గర్భిణీ స్త్రీ అంగన్వాడి కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని గర్భిణులకు సూచించారు. గర్భవతులకు ఆకుకూరలు కూరగాయలు తింటే రక్తహీనతనం నివారించవచ్చున్నారు. ఈ సందర్భంగా పోషణ మాసం ప్రాముఖ్యతపై వివరించారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన, మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు హనుమంతు రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో ఘనంగా మహనీయుల జయంతి వేడుకలు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం) గద్వాల పట్టణంలోని ప్రియదర్శిని మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహనీయుల జయంతులను పురస్కరించుకుని శుక్రవారం మహాత్మా జ్యోతిరావ్ బా పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మీనాక్షి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళిలర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ భారతీయ - సమాజంలో అనాదిగా, కాలానికి అనుగుణంగా మార్పులు వస్తూ సమాజాన్ని చైతన్యం చేయడంలో మహనీయులు కృషి ఎంతో ఉంది అన్నారు. పూలే, అంబేద్కర్ మన సమాజానికి మన దేశానికి చేసిన సేవలను విద్యార్థినులకు వివరించారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సిజి లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో విద్య ద్వారానే మార్పు ఆశించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కో ఆర్డినేటర్ జగన్మోహన్, అద్యాపకులు చంద్రశేఖరరెడ్డి, లక్ష్మీనారాయణ, అద్యాపక బృందం కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# చాలా సంతోషంగా ఉంది
## పోతురాజు యాదయ్య మాదిగ

బుద్వేల్, ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం): కొందరు పెద్దల సహకారంతో రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని స్వంత ఖర్చులతో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని విగ్రహ దాత పోతురాజు యాదయ్య మాదిగ అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకల సందర్భంగా వందలాదిమంది నాయకులు , ప్రజా ప్రతినిదులు విగ్రహం వద్దకు వచ్చి ఆయనకు నివాళులర్పిస్తుంటే చూసి సంతోషం వేస్తుందన్నారు. విగ్రహ ఏర్పాటుకు సహకరించిన పెద్దలు కనకమామిడి జంగయ్య , డాక్టర్ వి శ్రీరాములు, క్యాసారం శంకర్ రావు మాదిగ, అప్పారెడ్డిగూడెం భీమయ్య, దివంగత వీర్ల పల్లి రామ్మోహన్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

**విగ్రహ ఆవిష్కరణ సమయంలో సహకరించిన వారికి సైతం**

విగ్రహ ఆవిష్కరణ సమయంలో సహకరించిన పెండ్యాల శ్రీనివాస్, పాల్వాయి శ్రీనివాస్ నాయి, వేముల శ్రీనివాస్ , కె రఘు గౌడ్ , అప్పారెడ్డి గూడెం మాధవి, అప్పారెడ్డిగూడెం మహేందర్ లతోపాటు నవజ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షులుగా పనిచేసిన భీమయ్య, ప్రధాన కార్యదర్శి వేముల వెంకటేష్, కోశాధికారి ఎస్ గంగాధర్, ఉపాధ్యక్షులు పి ఈశ్వర్ తో పాటు ప్రవీణ్ కుమార్, ఈ శ్రీకాంత్ తదితరులకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.



నివాళులు అర్పిస్తున్న పూలే విగ్రహ దాత పోతురాజు యాదయ్య మాదిగ, విగ్రహం ఏర్పాటు చేసిన ముఖ్యులు కనకమామిడి జంగయ్య, డాక్టర్ వి శ్రీ రాములు, క్యాసారం శంకర్ రావు మాదిగ. చిత్రంలో టీడీపీ నాయకులు ఎన్ వెంకటేశ్





ఆక్రమణలు కూల్చివేసిన అధికారులు

# ఎర్రబోడలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

బుద్వేల్, ఏప్రిల్11(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ మండలం హైదర్ గూడ ఎర్రబోడ సర్వే నెంబర్ 7లో గల ప్రభుత్వ భూమిలో 1200 గజాల స్థలాన్ని కొందరు ప్రైవేటు వ్యక్తులు నకిలీ పత్రాలను సృష్టించి ప్రహరీ నిర్మాణం చేయడంతో పాటు గది ని నిర్మించడంతో శుక్రవారం రాజేం ద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం అధికారులు ఆ అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. వివరాలోకి వెళితే హైదర్ గూడ సర్వే నెంబర్ 7లో ప్రభుత్వ భూమి ఉండేది. అందులో కొంత బాగాన్ని స్థానికులు శ్రీ సప్తగిరి వెంకటేశ్వర స్వామీ దేవాలయం నిర్మించగా, మరి కొంత స్థలాన్ని విద్యుత్ సబ్ స్టేషన్ కు కేటాయించారు. ఇదే ప్రాంతంలో హైదర్రీడ దళితులకు స్మశానవాటిక కోసం స్థలం కావాలని అప్పట్లో టీడీపీ రాజేంద్రనగర్ మున్సిపాలిటీ అధ్యక్షునిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే కె. ఎస్ రత్నం 1997లో రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. దళితుల స్మశానవాటిక కు స్థలం కేటాయించకపోతే ఒక దశలో ఆయన పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటానని అధికారులకు హెచ్చరించారు. దీంతో అదే రోజున రంగారెడ్డి జిల్లా కలెక్టర్ దళితుల స్మశానవాటికకు ఎర్రబోడ సర్వే నెంబర్ 7లో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ జీవో విడుదల చేశారు. అయితే అక్కడ శ్రీ సప్తగిరి వెంకటేశ్వర స్వామీ దేవాలయం ఉం డటంతో స్మశానవాటిక గా ఆ స్థలాన్ని ఎవరు ఉపయోగించలేదు. అదే స్థలానికి సమీపంలో ఉన్న 12వందల గజాల స్థలాన్ని నకిలీ పత్రాలతో కొందరు వ్యక్తులు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తుం డగా స్థానికుల ఫిర్యాదు మేరకు తహసీల్దార్ బి.రాములు ఆధ్వర్యంలో ఆ అక్రమ నిర్మాణాలను తొలగించారు. రాజేంద్రనగర్ తహసీల్దార్ ప్రత్యేక చొరవ తీసుకుని ఎర్రబోడ భూములను కా పాడాలని ప్రజలు కోరుతున్నారు.



హెచ్ ఎం డీ ఏ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చామని చూపుతున్న మధుబన్ కాలనీ అసోసియేషన్ సభ్యులు

## మధుబన్ కాలనీలో ఖాళీగా ఉన్న ఇండ్లను యాక్షన్ ద్వారా వేలం వేయాలి

బుద్వేల్, ఏప్రిల్11(ప్రభాత ఉదయం): మధుబన్ కాలనీ హుడా కాంప్లెక్స్ ఖాళీ స్థలాలను దళారులకు అన్యాక్రాంతం కాకుండ ఓపెన్ యాక్షన్ ద్వారానే అర్హులైన వారికి కేటాయించాలని కోరుతు మధుబన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హెచ్ఎండీఏ కమిషనర్ ను గురువారం కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు విజయ్కుమార్, కె.వెంకటేశ్, ఆర్.ప్రశాంత్ గౌడ్, ఎ.సతీశ్, ఎస్.విజయ్కుమార్ తదితరులు మాట్లాడుతూ, కొందరు దళారులు దొడ్డి దారిన అలాట్మెంట్ చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, అలా జరిగితే ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుందన్నారు. 1982లో మధుబన్ కాలనీ లో హుడా ఆధ్వర్యంలో మొదటి సారిగా ఇండ్లు నిర్మించారన్నారు. ఎంఐజీ, ఎల్ఐజీ, ఈడబ్ల్యుఎస్ ఇండ్లు నిర్మించి హెచ్ఎండీఏ ఉద్యోగులకు కేటాయించారన్నారు. అయితే అక్కడ ఎవరు లేక పోవడంతో ప్రస్తుతం 108 ఇండ్లు ఖాళీగా ఉన్నాయన్నారు. వాటిని ఓపెన్ యాక్షన్ ద్వారానే వేలం వేయాలన్నారు.

## అన్ని వర్గాల ప్రజల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే: జర్నలిస్టులు

బుద్వేల్, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం): స్వాతంత్ర్యానికి పూర్వమే అన్యాయానికి గురవుతున్న ప్రజల పక్షాన నిలబడి పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని జర్నలిస్టు లు అప్పారెడ్డిగూడెం భీమయ్య, మేకల దామోదర్ రెడ్డి , ఎం బాలసుబ్రమణ్యం, బుడిగెల బాబు రావు, వర్కాల చందు లు అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ లోని పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పూలే సేవలను కొనియాడారు.



పూలే విగ్రహానికి నివాళులు అర్పించిన పాత్రికేయులు

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక



కొత్తకోట పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే గారి 199 వ జయంతి సందర్భంగా నేడు జ్యోతిరావు పూలే గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సి డి సి మాజీ చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి బీసం చెన్నకేశవరెడ్డి మాజీ మార్కెట్ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాసులు రాములు పాల్గొన్నారు అనంతరం బూత్కూర్ గ్రామం బోయ కురుమన్న పుష్పమ్మ కుమారుని వివాహ వేడుకలో పాల్గొని నవ వధూవరులను ఆశీర్వదించిన సి డి సి మాజీ చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




సిఐ, ఎస్ఐ ని సన్మానిస్తున్న బిజెపి పార్టీ నాయకులు

## సీఐ, ఎస్ఐలకు సన్మానం

కొత్తకోట, ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణ కేంద్రంలో ఈనెల మూడో తేదీన శివ హనుమాన్ జ్యువలరీ దుకాణంలో దొంగతనం జరిగిన విషయం పట్టణ ప్రజలకు తెలిసిందే. ఈ దొంగతనం మహారాష్ట్రకు చెందిన అంతరాష్ట్ర ముఠా పట్టుకొని దొంగతనం కేసును అతి స్వల్ప సమయంలో చేదించి, సొమ్మును రికవరీ చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంబాబు,ను సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆనంద్, ను పట్టణ భారతీయ జనతా పార్టీ తరపున సన్మానించి అభినందించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర అసెంబ్లీ కో కన్వీనర్ కొమ్ము భరత్ భూషణ్ మాట్లాడుతూ దొంగల విషయంలో పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, పట్టణంలో పలు లాడ్జీలు. ఇంటిని అద్దెకు ఇచ్చేటప్పుడు తప్పనిసరిగా వారి వివరాలను తీసుకోవాల్సిందిగా చెప్పారు. ఈ కార్యక్రమంలో వనపర్తి శ్రీనివాస్ రెడ్డి, కోటీశ్వర్ రెడ్డి, సబి రెడ్డి వెంకట్ రెడ్డి, ఆవుల రాఘవేందర్ గౌడ్ లు పాల్గొన్నారు.




## జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు

కొత్తకోట, ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం) సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే ఆశయాల కోసం సమాజంలోని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని కొత్తకోట మండల నాయకులు కోరారు. శుక్రవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి పుష్పాంజలు కట్టించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ జి. రాములు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ఆ మహనీయునికి నివాళులర్పించిన ఉమ్మడి పాలమూరు జిల్లా సిడిసి మాజీ చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి , మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న మదనపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్

## పూలే ఆశయాలను కొనసాగిద్దాం

కొత్తకోట, ఏప్రిల్ 11 ( ప్రభాత ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని చౌరస్తాలో శుక్రవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ,ఓసి,మైనార్టీల జేఏసీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా రాములు యాదవ్ నాయకత్వంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పలు రాజకీయ పార్టీ నాయకులు హాజరై పూలె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం విద్యను అందించేందుకు పూలే అలుపెరుగని పోరాటం చేశారని చెప్పారు. జ్యోతిరావు పూలే స్ఫూర్తితో వారి అభ్యున్నతికి మనమంతా కృషి చేయాలని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పట్టణ జేఏసీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్న కొత్తకోట పట్టణానికి కేవలం 6 పడకల ఆసుపత్రి ఉందని దీనిపై పలు రాజకీయ పార్టీలు ఆత్మ విమర్శన చేసుకోవాలని నాయకులు అన్నారు. త్వరలో కొత్తకోట బాగు కొరకు నియోజకవర్గ ఏర్పాటు పై అన్ని రాజకీయ పార్టీలు ఏకమై అలుపెరుగని పోరాటం చేద్దామని ముక్తకంఠంతో చెప్పారు. ఈ కార్యక్రమంలో మదనపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లె పాగు ప్రశాంత్, మాజీ జెడ్పిటిసి పి.విశ్వేశ్వర్, అసెంబ్లీ కో కన్వీనర్ కొమ్ము భరత్ భూషణ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీచుపల్లి యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి, అడ్వకేట్ రాములు యాదవ్, మాజీ కోఆప్షన్ సభ్యులు జేయంమిషేక్, వనపర్తి శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రెడ్డి, గాడిలా ప్రశాంత్, వెంకట్ రెడ్డి, ఇబ్రాయిల్, సుభాష్, జెకె ప్రసాద్,కురుమూర్తి, పెంటన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదిన మహోత్సవం మహా పడిపూజ

కొత్తకోట, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం) కొత్తకోట మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప క్షేత్రం నందు అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ గోపాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో అర్చకులు జంగం నటరాజు, మఠం గంగాధర్ , అనిల్ స్వామి పూజ కార్యక్రమాలు నిర్వహించగా ఈరోజు అయ్యప్ప స్వామి జన్మదినం అయిన చైత్రమాస ఉత్తరా నక్షత్ర సందర్భంగా స్వామివారి జన్మనక్షత్రం పురస్కరించుకుని జ్యోతి ప్రజ్వలనతో స్వామివారి జన్మదిన పూజ వేడుకలను నిర్వహించారు మరియు అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకం మహా పడిపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజ్వారం శ్రీ అంబత్రయ క్షేత్ర పీఠాధిపతి శ్రీ ఆదిత్య పరాశ్రీ గురూజీ

శ్రీ శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణంలో సమస్త భక్తాదులకు అవకాశం కల్పించాలని ఉద్దేశంతో ఇంటింటా ఇటుక పూజ నిర్వహించాలని సంకల్పించారు ఆలయ ప్రాంగణంలో 108 ఇటుకలను ఏర్పాటు చేసి వాటిని శుద్ధ జలాలతో శుద్ధిచేసి పసుపు కుంకుమ తో అలంకరించి వాటికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆదిత్య పరశ్రీ గురూజీ గారి చేతుల మీదుగా భక్తులకు అట్టి ఇటుకలను అందజేశారు ఆ ఇటుకలను వారి యొక్క గృహములందు సుచి శుభ్రతతో 11 రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి తదనంతరం ఆలయ నిర్వాహకులకు అందజేయాలని వారు తెలిపారు

### స్వామివారికి ప్రత్యేక ఆభరణ అలంకారముగా మయూర శిఖ ముకుళిత యోగ చక్రం - శ్రీ ఆదిత్య పరశ్రీ

ఆలయ నిర్మాణ అనంతరం ప్రతిష్ఠించుకున్న స్వామివారి మూల విగ్రహానికి అంబత్రయ క్షేత్రం తరపున మయూర శిఖ ముకులిత యోగచక్రం తయారు చేయించి ఇస్తామని అట్టి యోగ చక్రానికి ఎన్నో ప్రత్యేకతలు ఉంటాయని యోగ చక్రం అనగా పాణి పటానికి అనుకుని గొడుగు ఏర్పాటు చేస్తూ గొడుగు చుట్టూ 108 దివ్యనామాలను చేరుస్తామని చక్రాన్ని చూడటానికి యోగులు సైతం ఇక్కడికి చేరుకుంటారని భారత దేశంలో ఏ అయ్యప్ప స్వామి ఆలయంలో కూడా ఇలాంటి చక్రం ఏర్పాటు చేయలేదని తాము తమ యొక్క శ్రీ పీఠంలో చేద్దామనుకున్నాము కానీ చేయలేక పోయామని అట్టి చిక్రాన్ని హరిహర సుత అయ్యప్ప ఆలయంలో ఏర్పాటు చేస్తామని ఆ చత్రాన్ని చూడటానికి ప్రపంచ నలుమూలల నుండి భక్తులు ఇక్కడికి వస్తారని యోగులు సైతం ఆ చిత్రాన్ని దర్శించడానికి ఈ క్షేత్రానికి వస్తారని అట్టిచత్రంతో అలంకరించిన స్వామి వారిని దర్శించినచో ఎలాంటి సమస్యలైనా క్షణకాలంలో




మాయమవుతాయని రాబోవు రోజులలో పవిత్ర పుణ్యక్షేత్రంగా ఈ ప్రాంతం విరాజిల్లుతుందని స్వామి వారు సందేశించారు ఈ ఆలయ నిర్మాణానికి తమ వంతుగా పూర్తి సహాయ సహకారాలను అందిస్తామని నిర్మాణం పూర్తయ్యే వరకు తమ యొక్క సహకారం ఉంటుందని తెలియజేసారు

ఆలయ నిర్మాణానికి 2,51,116/- విరాళ దాతలుగా కొత్తకోట పట్టణానికి చెందిన అనురాధ %హ×జ% శ్యామసుందర్ గౌడ్ దంపతులు , భీమ స్వర్ణలత మణికంఠ రాజు దంపతులు విరాళాన్ని ప్రకటించారు ఈ సందర్భంగా వారికి శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి వారిచే వారిని శాలువాతో సత్కరించి అభినందించారు

ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు ధూపం నాగరాజు , పొగాకు అనిల్ కుమార్, విశ్వనాథం గంగాధర్, బలిజ లింగేశ్వర్, వేముల సుధాకర్ రెడ్డి, సత్యం సాగర్, లక్ష్మీనారాయణ యాదవ్, కవీందర్ రెడ్డి ,ఉ మామహేశ్వర రెడ్డి, మణికంఠ రాజు ,శ్యాంసుందర్ గౌడ్ ,నగరాల శివకుమార్ రెడ్డి ,భాస్కర్ రెడ్డి ,రవి రెడ్డి, రాజశేఖర్ ,బీమా కిషోర్ తదితరులు పాల్గొన్నారులిఘనంగా అయ్యప్ప స్వామి జన్మదిన మహోత్సవం మహా పడిపూజలి

కొత్తకోట మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప క్షేత్రం నందు అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ గోపాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో అర్చకులు జంగం నటరాజు, మఠం గంగాధర్ , అనిల్ స్వామి పూజ కార్యక్రమాలు నిర్వహించగా ఈరోజు అయ్యప్ప స్వామి జన్మదినం అయిన చైత్రమాస ఉత్తరా నక్షత్ర సందర్భంగా స్వామివారి జన్మనక్షత్రం పురస్కరించుకుని జ్యోతి ప్రజ్వలనతో స్వామివారి జన్మదిన పూజ వేడుకలను నిర్వహించారు మరియు అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకం మహా పడిపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు

ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజ్వారం శ్రీ అంబత్రయ క్షేత్ర పీఠాధిపతి శ్రీ ఆదిత్య పరాశ్రీ గురూజీ

శ్రీ శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణంలో సమస్త భక్తాదులకు అవకాశం కల్పించాలని ఉద్దేశంతో ఇంటింటా ఇటుక పూజ నిర్వహించాలని సంకల్పించారు ఆలయ ప్రాంగణంలో 108 ఇటుకలను ఏర్పాటు చేసి వాటిని శుద్ధ జలాలతో శుద్ధిచేసి పసుపు కుంకుమ తో అలంకరించి వాటికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆదిత్య పరశ్రీ గురూజీ గారి చేతుల మీదుగా భక్తులకు అట్టి ఇటుకలను అందజేశారు ఆ ఇటుకలను వారి యొక్క గృహములందు సుచి శుభ్రతతో 11 రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి తదనంతరం ఆలయ నిర్వాహకులకు అందజేయాలని వారు తెలిపారు

స్వామివారికి ప్రత్యేక ఆభరణ అలంకారముగా మయూర శిఖ ముకుళిత యోగ చక్రం - శ్రీ ఆదిత్య పరశ్రీ

ఆలయ నిర్మాణ అనంతరం ప్రతిష్ఠించుకున్న స్వామివారి మూల విగ్రహానికి అంబత్రయ క్షేత్రం తరపున మయూర శిఖ ముకులిత యోగచక్రం తయారు చేయించి ఇస్తామని అట్టి యోగ చక్రానికి ఎన్నో ప్రత్యేకతలు ఉంటాయని యోగ చక్రం అనగా పాణి పటానికి అనుకుని గొడుగు ఏర్పాటు చేస్తూ గొడుగు చుట్టూ 108 దివ్యనామాలను చేరుస్తామని చక్రాన్ని చూడటానికి యోగులు సైతం ఇక్కడికి చేరుకుంటారని భారత దేశంలో ఏ అయ్యప్ప స్వామి ఆలయంలో కూడా ఇలాంటి చక్రం ఏర్పాటు చేయలేదని తాము తమ యొక్క శ్రీ పీఠంలో చేద్దామనుకున్నాము కానీ చేయలేక పోయామని అట్టి చిక్రాన్ని హరిహర సుత అయ్యప్ప ఆలయంలో ఏర్పాటు చేస్తామని ఆ చత్రాన్ని చూడటానికి ప్రపంచ నలుమూలల నుండి భక్తులు ఇక్కడికి వస్తారని యోగులు సైతం ఆ చిత్రాన్ని దర్శించడానికి ఈ క్షేత్రానికి వస్తారని అట్టిచత్రంతో అలంకరించిన స్వామి వారిని దర్శించినచో ఎలాంటి సమస్యలైనా క్షణకాలంలో మాయమవుతాయని రాబోవు రోజులలో పవిత్ర పుణ్యక్షేత్రంగా ఈ ప్రాంతం విరాజిల్లుతుందని స్వామి వారు సందేశించారు ఈ ఆలయ నిర్మాణానికి తమ వంతుగా పూర్తి సహాయ సహకారాలను అందిస్తామని నిర్మాణం పూర్తయ్యే వరకు తమ యొక్క సహకారం ఉంటుందని తెలియజేసారు

ఆలయ నిర్మాణానికి 2,51,116/- విరాళ దాతలుగా కొత్తకోట పట్టణానికి చెందిన అనురాధ ఎల్ఐసి శ్యామసుందర్ గౌడ్ దంపతులు , భీమ స్వర్ణలత మణికంఠ రాజు దంపతులు విరాళాన్ని ప్రకటించారు ఈ సందర్భంగా వారికి శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి వారిచే వారిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు ధూపం నాగరాజు , పొగాకు అనిల్ కుమార్, విశ్వనాథం గంగాధర్, బలిజ లింగేశ్వర్, వేముల సుధాకర్ రెడ్డి, సత్యం సాగర్, లక్ష్మీనారాయణ యాదవ్, కవీందర్ రెడ్డి ,ఉ మామహేశ్వర రెడ్డి, మణికంఠ రాజు ,శ్యాంసుందర్ గౌడ్ ,నగరాల శివకుమార్ రెడ్డి ,భాస్కర్ రెడ్డి ,రవి రెడ్డి, రాజశేఖర్ ,బీమా కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి కుటుంబం కుల పార్టీ కాదు బలమైన క్యాడర్ ఉన్న పార్టీ

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్పల్లి, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం) భారతీయ జనతా పార్టీ 45'వ స్థాపన దివస్ వేడుకలు ఫతేనగర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు కంచి మహేందర్ ఆధ్వర్యంలో గౌతం నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని కార్యకర్తలు అందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గౌతమ్ నగర్ భూత్ అధ్యక్షుడు రాదేశ్యామ్ పార్టీ జెండా ఆవిష్కరించరు. భారతీయ జనతా పార్టీ కుటుంబం కుల పార్టీ కాదని జాతీయ సమైక్యత భావం కలిగిన పార్టీఅని భారత్ మాతాకీ జై (భారత్ అంటే మన దేశ భూమి) అని, (మాతాకీ జై అంటే మన వారసత్వ సంపద సంస్కృతికీ జై) అని భావిస్తూ దేశం పట్ల అంకిత భావం కలిగినటువంటి కార్యకర్తలున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని, భారత్ మాతాకీ జై అనే నినాదంతో దేశంలోని అన్ని వర్గాల ప్రజలను సంరక్షిస్తూ వారి అభ్యున్నతికి



పాటుపడుతున్న పార్టీ బిజెపి మాత్రమేనాని రాజేశ్వరరావు తెలియ జేశారు. అనంతరం సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే198'వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, బాలేష్, రఘు, సురేష్, అశోక్, శివ, గోపాల్, ఉషారాణి, బేతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# సీఐటీయూ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిభా పూలే జయంతి

### మహనీయుల ఆయశాలకోసం పని ప్రతి కార్మికులు కృషి చెయ్యాలి

### సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

కూకట్ పల్లి, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం లో మహనీయులు మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్బంగా సీఐటీయూ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ నివాళి కార్యక్రమం లో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు స్వాతి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని అయన మాట్లాడుతూ దేశంలో మనిషినీ మనిషిగా చూడాలని కోరుకున్నాడు. దేశం లో సామాజిక న్యాయం కావాలని కోరుకున్న గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతి భా పూలే అని అన్నారు. దేశం లో మహిళలు చదుకుంటున్నారు అంటే దానికి మూలం మహాత్మా నే అని అన్నారు. ఆయనకు నివాళి అర్పించడం అంటే సామాజిక న్యాయం కోసం అందరం కృషి చెయ్యడమే అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆశలు పి.స్వాతి, సంతోష జ్యోతి, రాజేశ్వరి, మంజుల, మాదవి, అనిత, బాలమణి, సరిత, జాన్సీ, లాస్య, పవిత్ర,శృతి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రజలందరికి హనుమాన్ జయంతి శుభాకాంక్షలు

### సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి : ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం) జ్ఞానానికి, బలానికి, ధైర్యానికి, సాహసానికి ప్రతిరూపమైన హనుమంతుడి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ రాష్ట్ర ప్రజలందరికి హనుమాన్ జయంతి శుభాకాంక్షలు. మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.



## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

కూకట్పల్లి, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం) శ్రీ మణికంఠ సేవసమితి ఆద్వర్యంలో పంచమి కాలనీ శ్రీ మరెమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన ఉత్తరణక్షత్ర పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ అయ్యప్పస్వామి జన్మదిన సందర్బంగా మహాపడిపూజ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిధులుగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు , జిల్లా గణేష్, నర్సింగ్ యాదవ్, సతీష్ రావు, హరికృష్ణ, రమేష్ రావు, ముఖ్య అతిథులుగా పాల్గొని అయ్యప్పస్వామిని దర్శించుకొని తదనంతరం పల్లకి ఊరేగింపు, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ మణికంఠ సేవసమితి కమిటీ సభ్యులు, శ్రీ మరెమ్మ తల్లి దేవాలయ కమిటీ అభ్యులు, మహిళలు, భక్తులు, అధికసంఖ్యలో పాల్గోని స్వామివారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608